# 44- శ్మశానవాటిక దర్శనం

عن بريدة ﷺ قال: قال رسول الله ﷺ: **كنت نهيتكم عن زيارة القبور فزوروها** أخرجه مسلم. وزاد الترمذي: **فإنها تذكّركم الآخر**

ప్రవక్త ﷺ ప్రవచించారని, బురైద రజియల్లాహు అన్హు ఉల్లేఖించారుః **"నేను ఇంతకు ముందు శ్మశానవాటికకు వెళ్ళకుండా మిమ్మల్ని నివారించాను. ఇప్పుడు మీరు వాటి దర్శనం చేయండి".** (ముస్లిం). తిర్మిజిలో ఉంది **"ఎందుకంటే సమాధులు ప్రళయదిన జ్ఞాపకాన్ని తాజా చేస్తాయి".**

عنه ﷺ قال: **كان النبي ﷺ يعلّمهم إذا خرجوا إلى المقابر أن يقول قائلهم: اَلسَّلاَمَ عَلَيْكُمْ أَهْلَ الدِّ يَارِ مِنَ الْمُؤْمِنِينَ وَالْمُسْلِمِينَ وَإِنَّا إِنْ شَاءَ اللَّهُ بِكُمْ لاَحِقُونَ، أَسْأَلُ اللَّهَ لَنَا وَلَكُمْ الْعَافِيَةَ**

బురైద ﷺ ఉల్లేఖనం ప్రకారం: ప్రవక్త ﷺ శ్మశానవాటికకు వెళ్ళినప్పుడు (వెళ్ళిన వ్యక్తి అందులో ప్రవేశించే ముందు) ఈ దుఆ చదవాలని వారికి నేర్పేవారుః **అస్సలాము అలైకుం అహ్లద్దియారి మినల్ ముఅమినీన వల్ ముస్లిమీన వఇన్నా ఇన్షాఅల్లాహు బికుం లాహిఖూన్. అస్అలుల్లాహ లనా వ లకుముల్ ఆఫియ.** (ముస్లిం).

عن ابي مرثد ﷺ قال: سمعت رسول الله ﷺ يقول: **لاتصلّوا إلى القبور، ولا تجلسوا عليها**

**"మీరు సమాధుల వైపు (ముఖము చేసి) నమాజ్ చేయకండి. వాటిపై కూర్చోకండి"** అని ప్రవక్త ﷺ చెప్పగా నేను విన్నాను అని అబూ మర్సద్ రజియల్లాహు అన్హు ఉల్లేఖించారు.

عن أبي هريرة ﷺ قال: قال رسول الله ﷺ: **لأن يجلس أحدكم على جمرة فتحرقَ ثيابَه فتخلصُ إلى جلده خير له من أن يجلس على قبر**

ప్రవక్త ﷺ ఉపదేశించారని, అబూ హురైర రజియల్లాహు అన్హు ఉల్లేఖించారుః **"మీలో ఒక వ్యక్తి నిప్పులపై కూర్చొని, ఆ నిప్పులు అతని బట్టలను కాల్చి, దాని సెగ శరీరానికి కల్గునట్టి పరిస్థితి సమాధిపై కూర్చునే దానికంటే మేలు"**. (అనగా సమాధిపై కూర్చోవడం తప్పు అని హెచ్చరించబడుతున్నది). (ముస్లిం).

## విశేషాలుః

1-శ్మశానవాటిక దర్శనం అభిలషణీయం. అది ప్రళయదినాన్ని స్మరింపజేస్తుంది.

2– ప్రవక్త ﷺ నేర్పిన విధంగా శ్మశానవాటికలో ప్రవేశించునప్పుడు సలాం చేసి ప్రవేశించుట అభిలషణీయం.

3– సమాధుల వైపు (ముఖము చేసి) నమాజు చేయుట నిషిద్ధం.